RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 46 | పేజీలు : 4 | సోమవారం 17 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-




## 50 మందిపై ఎన్టీఏ వేటు

కీలక స్థానాల్లో నూతన నియామకాలు

పరీక్షల వివాదాలతో ఎన్టీఏలో భారీ ప్రక్షాళన

50 మందికి పైగా సిబ్బందిని తొలగించిన కేంద్రం

కీలక పోస్టుల్లోకి కొత్త నిపుణుల నియామకం

పరీక్షా విధానంలో కఠిన నిబంధనలు అమలుకు ఆదేశం

## డీఎస్సీని చాలా బాధ్యతగా తీసుకుని నిర్వహించాం

"ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం

మొత్తం 148 రోజుల్లోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేశాం

విద్యా వ్యవస్థలో తెదేపా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు అమలు చేసింది.

మెగా డీఎస్సీ-2025పై అసెంబ్లీలో మంత్రి లోకేశ్



**అమరావతి**

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. మెగా డీఎస్సీ-2025పై అసెంబ్లీలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. డీఎస్సీని చాలా బాధ్యతగా తీసుకుని నిర్వహించామని పేర్కొన్నారు. "ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. మొత్తం 148 రోజుల్లోనే డీఎస్సీ నియామకాలు పూర్తి చేశాం. విద్యా వ్యవస్థలో తెదేపా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు అమలు చేసింది. టీచర్ల నియామకాలు, బదిలీలు పారదర్శకంగా ఉండాలని సీఎం భావించారు. మా ప్రభుత్వం టీచర్లను సింగపూర్, ఫిన్‌లాండ్‌లకు పంపింది. గతంలో వైకాపా ప్రభుత్వం టీచర్లను మద్యం దుకాణాల ముందు నిలబెట్టింది" అని మంత్రి లోకేశ్ అన్నారు. "ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ ఉంది. వ్యవస్థను ఎవరైనా ప్రశ్నించవచ్చు. భిన్నాభిప్రాయాలు ఉన్నవారు కోర్టుల్లో 336 కేసులు దాఖలు చేశారు. వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు స్పష్టంగా చెప్పింది. డీఎస్సీలో ఇలాంటి రిజర్వేషన్ - మిగతా3లో




## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం

- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా
- 14 రాష్ట్రాల్లో విస్తృతంగా ఆపరేషన్లు.. 200 మందికి పైగా అరెస్ట్

## అసెంబ్లీకి రండి డీఎస్సీపై చర్చిద్దాం

- వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సవాల్
- మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీ చేశాం
- చరిత్రలో తొలిసారి 148 రోజుల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియ పూర్తి
- పారదర్శకంగా, అవకతవకలకు ఆస్కారం లేకుండా పోస్టులు భర్తీ చేశామన్న చంద్రబాబు



**అమరావతి**

ప్రపంచంలో అధిక తలసరి ఆదాయం గల జాతి తెలుగుజాతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. విద్య విషయంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. గురుకుల పాఠశాలల నూతన విధానం తీసుకొచ్చింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఈరోజు దేశవ్యాప్తంగా రెసిడెన్షియల్ స్కూల్స్? వచ్చాయని తెలిపారు. డీఎస్సీ నియామకాల అంశంపై అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'దేశంలో తొలిసారి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు కూడా సరిగా లేవు. పాఠశాలలతో పాటు మండలానికి ఒక కాలేజీ ఏర్పాటు విధానం తెచ్చాం. డివిజన్‌కు ఒక ఇంజినీరింగ్ కళాశాల, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ విధానం తెచ్చాం. రంగారెడ్డి జిల్లాలో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలు దేశంలో ఎక్కడా లేవు. అధిక తలసరి ఆదాయం గల జిల్లాకు చిరునామాగా - మిగతా3లో

## ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు



- 22ఏను భూతంగా చూపించి
- ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు : మంత్రి పొంగులేటి
- ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులపై ఆరా
- రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, ఆర్డీవోలతో సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్**

22ఏ (భూముల నిషేధిత జాబితా)ను భూతంగా చూపించి ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. ఈ కారణంతో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు. తీవ్ర జాప్యం చేయకుండా ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నిషేధిత భూముల అంశంపై రంగారెడ్డి, మేడ్చల్ -మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్‌లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. 22-ఏలో భూమి ఉందనే కారణంతో ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎవరికీ లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సమస్యను పరిష్కరించడం అధికారులుగా మీ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. నిజమైన భూ హక్కుదారుడికి న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ రెండింటిలో ఏ ఒక్క దానిని నిర్లక్ష్యం చేసినా ప్రభుత్వం తీవ్రంగా - మిగతా3లో

## మండలిలో 'డీఎస్సీ' రగడ

బొత్సకు అచ్చెన్నాయుడు కౌంటర్

డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్న అచ్చెన్నాయుడు

మెగా డీఎస్సీ-2025లో అవకతవకలపై సీబీఐ విచారణకు విపక్షం డిమాండ్

విద్యాశాఖ మంత్రిగా బొత్స విఫలమయ్యారంటూ అచ్చెన్న విమర్శలు

అచ్చెన్న వ్యాఖ్యలపై దుమారం, క్షమాపణ చెప్పాలని విపక్షం పట్టు

గందరగోళం మధ్య శాసనమండలి రెండు సార్లు వాయిదా





## నిజాలు బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే సరైన మార్గం

- బొత్స సత్యనారాయణ
- డీఎస్సీ అంశంపై శాసనమండలిలో వైసీపీ రచ్చ
- నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలన్న బొత్స సత్యనారాయణ
- నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపాటు

## తెలంగాణలో 'సర్' ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

- 92 లక్షల మందికి నోటీసులు!
- తెలంగాణలో సర్ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల.
- ముసాయిదాలో 2.64 కోట్ల మంది పేర్లు
- 92 లక్షల మందికి నోటీసులు ఇవ్వనున్నట్లు వెల్లడి
- నోటీసులకు సెప్టెంబర్ 16 వరకు గడువు
- ఏఎస్‌బీ జాబితాలో 73 లక్షల మంది



**హైదరాబాద్**

తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. సర్‌కు ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన 2,64,87,214 మంది పేర్లతో ముసాయిదా జాబితా రూపొందించినట్లు చెప్పారు. మొత్తం ఓటర్లలో - మిగతా3లో

## రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు



సోమవారం 17 ఆగస్టు 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## అనంత జిల్లా కు 22 న చంద్రబాబు రాక..!"

**ఈనెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన..!**

**బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో పలు చోట్ల స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్.**





**అనంతపురం, ఆగస్టు 17 : సీమ వార్త సాయంకాలం.** ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్దరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్దరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలిప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కమలం కొలనులో.... వికసించిన విష్ణువర్ధనుడు..!!

**.....విష్ణువర్ధన్ రెడ్డికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత..!!**

**బిజెపి జాతీయ కమిటీలో ఆంధ్రప్రదేశ్ నుంచి జాయింట్ కోఆర్డినేటర్ గా ఎంపిక.**

**కదిరిలో సంబరాలు... విష్ణువర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ.**

**కదిరి ఆగస్టు 17 సీమ వార్త సాయంత్రం.**

ఆంధ్రప్రదేశ్ బీజేపీకి చెందిన యువ నాయకుడు, పార్టీ వక్త ఎస్. విష్ణువర్ధన్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంలో ఆయనకు ఆల్ సెల్స్ జాయింట్ కో–ఆర్డినేటర్‌గా బాధ్యతలు కేటాయించడం ద్వారా పార్టీ జాతీయ నాయకత్వం విష్ణువర్ధన్ రెడ్డిపై ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టం చేసింది. రాష్ట్ర రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, పార్టీ సిద్ధాంతాలను బలంగా వినిపించే నాయకుడిగా గుర్తింపు పొందిన విష్ణువర్ధన్ రెడ్డికి ఇప్పుడు జాతీయ స్థాయిలో పార్టీ అనుబంధ విభాగాల సమన్వయం వంటి కీలక బాధ్యత దక్కడం - మిగతా3లో

## సవితమ్మ చొరవతో.... పల్లెదారి ఇక రహదారి..!!

గోరంట్ల మండలంలో అభివృద్ధి పనులకు భూమిపూజ.

మల్లాపల్లి నుంచి కలగేరి కి రూ, 1.40 కోట్లు, హిందూపురం రోడ్డు నుంచి ఎం కొత్తపల్లి మీదుగా బూచే పల్లి కి రూ, 2.58 కోట్ల నాస్కి నిధులు.

భూమి పూజతో పనులు ప్రారంభించిన... మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు.

పాల్గొన్న మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్.

గోరంట్ల బూడిద గిన్నెలో రూ 30 లక్షలతో అభివృద్ధి పనులకు నాంది.

వెంకటేశ్వరరావుకు అడుగడుగున ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు ప్రజలు.



**గోరంట్ల, ఆగస్టు 17 సీమ వార్త సాయంత్రం.** మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతానికి ప్రయాణం చేయాలంటే రహదారులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మంత్రి సవితమ్మ చొరవతో మంజూరైన కోట్లాది రూపాయల నిధులతో మారుమూల పల్లెల నుంచి పట్టణానికి రహదారులను ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించడంతో ఆయా ప్రాంతాల పల్లె ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా గోరంట్ల మండలంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. , తెలుగుదేశం పార్టీ పెనుగొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు వెంట మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నరేష్, పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, స్థానిక పార్టీ నాయకులు నరేష్ యాదవ్, కొత్తపల్లి నరసింహులు, మల్లాపల్లి మహమ్మద్, మల్లాపల్లి పెయ్యాల వెంకటరెడ్డి,ఫిరోజ్, కలగేరి కి చెందిన గంగిరెడ్డి, అంగడి గంగిరెడ్డి, రామాంజనేయరెడ్డి, వెంకటరెడ్డి, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, రవి మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సుబ్బారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్,నాగే నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, జయరాం, మందలపల్లి గంగాధర, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మీపతి, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గుమ్మయ్య గారి పల్లి హరి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా మల్లాపల్లి నుంచి కలగేరి వరకు రూ.1.40 కోట్లతో, అలాగే హిందూపురం మెయిన్ రోడ్డు నుంచి ఎమ్ కొత్తపల్లి మీదుగా బుగానిపల్లి వరకు రూ.2.58 కోట్ల సాస్కి నిధులతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు.అనంతరం గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని బుడిదదిన్నె గ్రామంలో రూ.30 లక్షలతో గ్రావెల్ ఫిల్లింగ్, జంగిల్ క్లియరింగ్, సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంత్రి సవితమ్మ కృషితో గోరంట్ల మండలంలో పలు అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.



**వెంకటేశ్వరరావు ను గజమాలతో సన్మానించిన...మహమ్మద్ వెంకటరెడ్డి...**

మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సవితమ్మ భర్త పార్టీ సీనియర్ నేత వెంకటేశ్వరరావు కు ఘన స్వాగతం పలుకుతూ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లాపల్లి మహమ్మద్, పెయ్యాల వెంకటరెడ్డి లు గజమాలతో సత్కరించి బాణాసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కమ్మ బాలకృష్ణ, పసుపులేటి శ్రీనివాసులు, మార్కెట్ యాడ్ డైరెక్టర్ హోటల్ చాంద్ బాషా, వృషభ దేవుడు, కాంట్రాక్టర్ బద్వేలు రమణారెడ్డి, కట్టుబడి అంజి, రోహిత్, సుభహన్, కురుబ మహేంద్ర, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్, హరీష్ రెడ్డి, డీలర్ రమేష్, మల్లేష్, సురేంద్ర, ఎస్ వి నారాయణ, వట్టే సుధాకర, ప్రతాప్ చౌదరి, రాజీవ్ కాలనీ మల్లికార్జున, సద్దాం, సింగిల్ విండో డైరెక్టర్ మెడికల్ స్టోర్ శ్రీనివాసులు శ్రీశైలం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.









## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో... బెస్ట్ యూనివర్సిటీ బెస్ట్ డీల్..!!

.....బెస్ట్ యూనివర్సిటీ.... ఆర్‌టిఐహెచ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం.

.... అనంతపురంలో ఎన్ ఓ యు చేసుకున్న బెస్ట్ యూనివర్సిటీ.

.... పాల్గొన్న రతన్ టాటా హబ్ సీఈవో హఫీజ్ భాష, వైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి.






**గోరంట్ల ఆగస్టు 17 సీమ వార్త సాయంత్రం.**

బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ (బెస్ట్‌ఐయూ), అనంతపురములోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్) సహకారంతో బెస్ట్‌ఐయూ––ఆర్‌టిఐహెచ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించింది. ఇది యూనివర్సిటీ యొక్క ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ సందర్భంగా, ఆవిష్కరణ, ఇంక్యుబేషన్ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి బెస్ట్‌ఐయూ మరియు ఆర్‌టిఐహెచ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆలోచనలను సాంకేతికతలుగా, స్టార్టప్‌లుగా మరియు ఉపాధి అవకాశాలుగా మార్చడంలో విద్యాసంస్థ ఆవిష్కరణ భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ఆర్‌టిఐహెచ్ సీఈఓ డాక్టర్ హఫీజ్ బాషా నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు మరియు నమూనాల ప్రదర్శన జరిగింది. సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, వాణిజ్యీకరణ మరియు స్టార్టప్ అభివృద్ధికి వాటిలో ఉన్న సామర్థ్యాన్ని డాక్టర్ హఫీజ్ బాషా మరియు ఆర్‌టిఐహెచ్ ఇంక్యుబేషన్ హెడ్ డాక్టర్ సల్మాన్ ప్రశంసించారు. వైస్–ఛాన్సలర్ డాక్టర్ కె. నాగజ్యోతి మాట్లాడుతూ, ఈ చొరవ విద్యార్థులకు నిజ జీవిత సవాళ్లకు సాంకేతికత ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి సాధికారత కల్పిస్తుందని, తద్వారా వారిని ఉద్యోగాన్వేషకులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా, మార్పు సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్, ఈ ఇంక్యుబేషన్ సెంటర్‌ను, ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతకు కేంద్రంగా మారే దిశగా బెస్ట్‌ఐయూ ప్రయాణంలో మరో మైలురాయిగా అభివర్ణించారు. చైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా, వారి వినూత్న ప్రయత్నాలకు బృందాన్ని మరియు విద్యార్థులను అభినందించారు.

బెస్ట్‌ఐయూ రిజిస్ట్రార్ డాక్టర్ ఎ. ఇమ్మాన్యుయేల్ మాట్లాడుతూ, బెస్ట్‌ఐయూ––ఆర్‌టిఐహెచ్ సహకారం, ఆలోచనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా, స్టార్టప్‌లుగా మార్చడానికి సరైన వేదికను, మార్గదర్శకత్వాన్ని మరియు పర్యావరణ వ్యవస్థను అందిస్తుందని, తద్వారా భవిష్యత్ ఆవిష్కర్తలను మరియు ఉద్యోగ సృష్టికర్తలను పోషించాలనే విశ్వవిద్యాలయం యొక్క దార్శనికతను ముందుకు తీసుకెళు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కేసర , సీట్ మరియు ఎస్ ఏ ఎం ఎస్ డీన్‌లు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు హాజరయ్యారు. వీరంతా ప్రారంభోత్సవంలో మరియు ప్రాజెక్ట్ ప్రదర్శనలో చురుకుగా పాల్గొన్నారు.



సీమ వార్త సాయంకాలం
సోమవారం
17 ఆగస్టు 2026

# అనుభవంలో ఉన్న వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



**సోమందేపల్లి ఆగస్టు 17 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు అధ్యక్షతన సిపిఎం మరియు అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పేదలతో కలిసి నక్కల గుట్టలో అనుభవంలో ఉన్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని, మూడు రోజుల పాటు విచారించిన నివేదికను బహిర్గతం చేయాలని, హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని నినాదాలు చేస్తూ వ్యక్తిగత అర్జీలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నక్కలగుట్ట ఇళ్ల స్థలాల కేటాయింపుల్లో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా ప్రతి పేదవానికి న్యాయం చేయాలని,ఇప్పటికే పేదవాళ్లు స్వాధీన అనుభవంలో ఉంటూ వేలాది రూపాయలు ఖర్చు చేసే సంవత్సరాల నుండి పట్టాహక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. అధికార పాలకుల బలగంతో రాజకీయ అండదండలు లేక ఆర్థికంగా బలంగా లేని దళితులు పేద బడుగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది గత్యంతరం లేక హైకోర్టును స్థలాల హక్కుల కోసం ఆశ్రయించారని మూడు రోజుల పాటు రెవెన్యూ అధికారులు విచారణ చేసిన సందర్భంగా కొంతమంది అనుభవంలో ఉన్న పేదలను కాదని ఇతరులకు స్థలాల కేటాయించినట్లు తద్వారా పేదలు భయభ్రాంతులకు గురైనట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. మరి కొంతమంది రాజకీయ అండతో స్థలంలోకి ప్రవేశించి జెసిబి లు పెట్టి స్థలాలు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చట్టబద్ధంగా ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి పేదవానికి న్యాయం జరిగే వరకూ సిపిఎం మరియు ప్రజా సంఘాలు పేదలకు అండగా ఉండి పోరాడుతుందన్నారు. అనంతరం తహసిల్దార్ మారుతి ప్రసాద్ కు వ్యక్తిగత అర్జీలు సమర్పించి సమస్య పరిష్కారానికి వివరణ కోరగా ప్రతి దరఖాస్తుదారునికి స్పందన రసీదు ఇస్తామని, అదేవిధంగా పూర్తిస్థాయి విచారణ చేసి అర్హులైన ప్రతి పేదవానికి న్యాయం చేస్తామని ఇప్పటికే విచారించిన నివేదికను 15 రోజులలో బహిర్గతం చేస్తామని తహసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు హనుమయ్య, నాగభూషణ, కొండా వెంకటేశులు, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్ ,రవి,రామాంజనేయులు,రామకృష్ణ , కుమ్మర కిష్టప్ప, బెస్త కిష్టప్ప , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, ఇళ్ల స్థలాల పేదలు వడ్డి నాగలక్ష్మి , ఉమాదేవి,శ్రీ లక్ష్మి, హనుమక్క, పద్మా,లక్ష్మీదేవి, పుష్ప, పెద్దక్క , రంగప్ప, లక్ష్మీనారాయణ, అశ్వర్థ నారాయణ, శ్రీనివాసులు, నాగరాజు, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కమలం కొలనులో....వికసించిన విష్ణువర్ధనుడు..!!

-మొదటిపేజీ తరువాయి

ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో ముఖ్యమైన మలుపుగా చెప్పవచ్చు.బీజేపీలో సంస్థాగత వ్యవహారాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. పార్టీకి అనుబంధంగా పనిచేసే వివిధ సెల్స్, విభాగాలు, కార్యకర్తల వ్యవస్థను సమన్వయం చేయడం అత్యంత కీలకమైన బాధ్యత. ఇలాంటి బాధ్యతను విష్ణువర్ధన్ రెడ్డికి అప్పగించడం వెనుక ఆయనకు ఉన్న సంస్థాగత అనుభవం, పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల్లో పార్టీ వాణిని సమర్థవంతంగా వినిపించే సామర్థ్యం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా మీడియా వేదికలపై బీజేపీ విధానాలను స్పష్టంగా, ధీటుగా వివరించే పార్టీ వక్తగా ఆయన ఇప్పటికే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రాజకీయ ప్రత్యర్థుల విమర్శలకు పార్టీ తరఫున సమర్థవంతంగా సమాధానం ఇవ్వడంలోనూ ఆయన తనదైన శైలిని ప్రదర్శిస్తూ వస్తున్నారు. విష్ణువర్ధన్ రెడ్డి రాజకీయ ప్రయాణాన్ని పరిశీలిస్తే కేవలం పదవుల కోసం సాగిన ప్రయాణంగా కాకుండా, సంస్థాగతంగా పనిచేస్తూ క్రమంగా ఎదిగిన నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. విద్యార్థి దశ నుంచే సంస్థాగత కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని, యువతతో మమేకమవుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. యువ నాయకత్వానికి ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో విష్ణువర్ధన్ రెడ్డికి జాతీయ స్థాయిలో బాధ్యతలు అప్పగించడం ద్వారా భవిష్యత్ తరానికి చెందిన నాయకత్వంపై బీజేపీ అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత పొందిన యువ నేతగా విష్ణువర్ధన్ రెడ్డి పేరు ఇప్పుడు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఆయనకు జాతీయ స్థాయిలో వివిధ సెల్స్ మధ్య సమన్వయం చేసే బాధ్యత రావడం ద్వారా ఆయన పరిధి మరింత విస్తరించింది. ఇకపై కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా పార్టీ అనుబంధ విభాగాల కార్యకలాపాలతో ఆయనకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడనుంది. వివిధ రాష్ట్రాల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాలతో సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆయనపై ఉంటుంది.విష్ణువర్ధన్ రెడ్డికి ఉన్న మరో ప్రధాన బలం ఆయన వాగ్ధాటి. బీజేపీ విధానాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడం, పార్టీపై వచ్చే విమర్శలకు రాజకీయంగా స్పందించడం, సమకాలీన అంశాలపై పార్టీ వైఖరిని బలంగా వినిపించడం వంటి విషయాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది. ఈ అనుభవాన్ని ఇప్పుడు జాతీయ స్థాయిలో పార్టీ సంస్థాగత ప్రయోజనాలకు ఉపయోగించుకునే అవకాశం లభించింది. ఒకవైపు పార్టీ సిద్ధాంతాలను బలంగా వినిపించే వక్తగా, మరోవైపు సంస్థాగత వ్యవహారాలను అర్థం చేసుకున్న నాయకుడిగా ఆయనకు ఉన్న గుర్తింపు కొత్త బాధ్యతలో ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది.బీజేపీ నూతన జాతీయ కార్యవర్గంలో సీనియర్ నాయకులకు అత్యంత కీలకమైన బాధ్యతలు అప్పగించడంతో పాటు యువ నాయకత్వానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం విశేషంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ నాయకురాలు దగ్గుబాటి పురందేశ్వరికి జాతీయ ఉపాధ్యక్షురాలిగా బాధ్యత దక్కడం, రాంమాధవ్ వంటి అనుభవజ్ఞుడైన తెలుగు నేతకు జాతీయ ఉపాధ్యక్ష పదవి లభించడం ఒకవైపు రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను పెంచితే, అదే కార్యవర్గంలో విష్ణువర్ధన్ రెడ్డికి కీలకమైన సమన్వయ బాధ్యత దక్కడం యువ నాయకత్వానికి లభించిన గుర్తింపుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి జాతీయ నాయకత్వంలో కీలక స్థానాలు దక్కుతున్న సమయంలో విష్ణువర్ధన్ రెడ్డికి వచ్చిన ఈ అవకాశం ఆంధ్రప్రదేశ్ బీజేపీ శ్రేణుల్లోనూ ఉత్సాహాన్ని నింపుతోంది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన నాయకులకు భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో అవకాశాలు లభిస్తాయనే నమ్మకాన్ని ఈ నియామకం మరింత బలపరుస్తోంది. ముఖ్యంగా యువతను పార్టీతో అనుసంధానం చేయడం, వివిధ వర్గాలను బీజేపీ సిద్ధాంతాలకు దగ్గర చేయడం, పార్టీ అనుబంధ విభాగాలను మరింత క్రియాశీలంగా మార్చడం వంటి అంశాల్లో విష్ణువర్ధన్ రెడ్డి పాత్ర కీలకంగా మారే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలని చూస్తున్న నేపథ్యంలో విష్ణువర్ధన్ రెడ్డికి లభించిన జాతీయ బాధ్యతకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పరిస్థితులు, సామాజిక సమీకరణాలు, స్థానిక రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న నాయకుల సేవలను జాతీయ స్థాయిలో ఉపయోగించుకోవడం ద్వారా పార్టీ విస్తరణకు మరింత వేగం తీసుకురావాలని బీజేపీ నాయకత్వం భావిస్తున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎదిగిన విష్ణువర్ధన్ రెడ్డికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత ఇవ్వడం వ్యూహాత్మకంగానూ ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ వక్తగా ప్రజలకు సుపరిచితమైన విష్ణువర్ధన్ రెడ్డికి ఇప్పుడు సంస్థాగత సమన్వయ బాధ్యత కూడా రావడంతో ఆయన రాజకీయ పాత్ర మరింత విస్తరించనుంది. ఇప్పటివరకు మీడియా వేదికలపై పార్టీ వాణిని వినిపించిన ఆయన ఇకపై పార్టీకి చెందిన వివిధ విభాగాలను సమన్వయం చేస్తూ సంస్థాగతంగా కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఈ రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగితే జాతీయ రాజకీయాల్లో ఆయనకు మరింత కీలకమైన పాత్ర లభించే అవకాశాలు కూడా ఉంటాయని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. విష్ణువర్ధన్ రెడ్డికి దక్కిన ఈ బాధ్యతను కేవలం ఒక పదవిగా చూడటం కంటే, బీజేపీ జాతీయ నాయకత్వం ఆయనపై ఉంచిన విశ్వాసానికి ప్రతీకగా చూడాల్సి ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలపై స్పష్టమైన అవగాహన, వాగ్ధాటి, సంస్థాగత అనుభవం, యువతతో అనుసంధానం వంటి అంశాలు ఆయనకు బలంగా ఉన్నాయి. వీటిని జాతీయ స్థాయిలో సమర్థవంతంగా వినియోగించుకుని పార్టీకి మరింత బలోపేతమైన సంస్థాగత వ్యవస్థను నిర్మించడంలో ఆయన ఎంతవరకు విజయవంత మవుతారన్నదే ఇప్పుడు కీలకంగా మారింది. రాష్ట్ర స్థాయి రాజకీయాల నుంచి జాతీయ స్థాయి బాధ్యతల దిశగా విష్ణువర్ధన్ రెడ్డి సాగిస్తున్న ప్రయాణంలో తాజా నియామకం ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ నాయకుడిగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం ఇప్పుడు దేశవ్యాప్తంగా పార్టీ వ్యవహారాలను ప్రభావితం చేసే స్థాయికి చేరుకోవడం ఆయనకు లభించిన ప్రత్యేక గుర్తింపుగా చెప్పవచ్చు.

## బండ్ల గణేష్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర ఆగస్టు 17 సీమ వార్త సాయంకాలం** ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కుమార్తె జనని -- సూర్యతేజ వివాహ మహోత్సవం హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక జే ఆర్ సి కన్వెన్షన్ వేదికగా సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు జనని -- సూర్యతేజలను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బండ్ల గణేష్ కుటుంబ సభ్యులను కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందించారు.

## చూపు లేని విద్యార్థికి మంజుల చారిటబుల్ ట్రస్ట్ చేయూత




**గోరంట్ల, ఆగస్టు 17: సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం చింతమానుపల్లి సమీపంలో మంజుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టుకతోనే చూపు లేని డిగ్రీ విద్యార్థికి చేయూత అందించారు. విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సహాయాన్ని అందించారు. పెడపల్లి ప్రాంతానికి చెందిన శ్రీరామ్ నాయక్ పుట్టుకతోనే చూపు లేకపోయినా, తన లోపాన్ని అధిగమిస్తూ ప్రస్తుతం డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చదువుపై ఆసక్తితో ఉన్నత విద్యను కొనసాగిస్తున్న శ్రీరామ్ నాయక్‌కు అండగా నిలిచేందుకు మంజుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు జతల దుస్తులతో పాటు రూ.1,000 నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, వైకల్యం ఉన్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. శ్రీరామ్ నాయక్ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అతని చదువు, బాగోగుల విషయంలో తమ వంతు సహాయ సహకారాలు కొనసాగిస్తామని తెలిపారు.

పుట్టుకతోనే చూపు లేకపోయినా పట్టుదలతో డిగ్రీ చదువుతున్న శ్రీరామ్ నాయక్‌ను అభినందిస్తూ, అతని విద్యాభ్యాసానికి భవిష్యత్తులోనూ అవసరమైన సహాయం అందించేందుకు ట్రస్ట్ సభ్యులు ముందుంటారని పేర్కొన్నారు. ట్రస్ట్ అందించిన సహాయానికి శ్రీరామ్ నాయక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థికి ఆర్థిక సహాయంతో పాటు దుస్తులు అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మంజుల, శ్రావణ్ కుమార్, అలాగే మీడియా రిపోర్టర్లు అంబే వెంకటేష్ , షానవాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, సామాగ్రి పంపిణి



**లేపాక్షి ఆగస్టు 17 సీను వార్త సాయంకాలం :** రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆశయంతో చదువు కునే పిల్లలకు చేయూతగా సోమవారంహిందూపురం నియోజక వర్గ వైసీపీ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి సూచనలు మేరకు వైసీపీ లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ ఆధ్వర్యంలో లేపాక్షి మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో (తెలుగు) దాదాపు 150 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లేపాక్షి వైసీపీ కన్వీనర్ సయ్యద్ నిసార్, సీనియర్ నాయ కులు చలపతి, మాధవ రెడ్డి, భాస్క ర్ రెడ్డి, శివప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పన్న, మైనారిటీ సెల్ అన్సార్, సోషల్ మీడియా మహ మ్మద్, తంజీర్, రామాంజనేయులు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సా ర్సిపి జెండాను ఎగరవేయాలి

------వైయస్సార్సీపీ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి





**లేపాక్షి ఆగష్ 17 సీమ వార్త సాయంకాలం:** లేపాక్షి మండల కేంద్రంలో సోమ వారం మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు గుడ్డం పల్లి వేణు రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవే యాలని, నాయ కులు, కార్యకర్తలు ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కో వాలని దిశా నిర్దేశం చేశారు. ఇకపై మండలంలో జరిగే ప్రతి ఎన్నికలోను వైఎస్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపి విజయం సాధించడం ఖాయ మన్నారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, పార్టీ శ్రేణులు పాల్గొ న్నారు.

## సాఫ్ట్ బాల్ జిల్లా జట్లలో సుండుపల్లె విద్యార్థులకు స్థానం



**టి సుండుపల్లె ఆగస్టు 17 సీమ వార్త సాయంత్రం** కడప జిల్లా పరిధిలోని సాఫ్ట్ బాల్ జూనియర్స్, సబ్ జూనియర్స్ బాల బాలికల జిల్లా జట్లకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పది మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఆదివారం జూనియర్స్, సబ్ జూనియర్స్ బాల బాలికల విభాగాలలో సాఫ్ట్ బాల్ ఉమ్మడి కడప జిల్లా జట్ల ఎంపిక కోసం పుల్లంపేట మోడల్ స్కూల్ ఆటస్థలంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలెక్షన్స్ నిర్వహించారు.జిల్లా జట్ల ఎంపికలో భాగంగా నిర్వహించిన సెలెక్షన్ లలో సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో సుండుపల్లె ఉన్నత పాఠశాల కు చెందిన నాగ చైతన్య, ప్రదీప్, ఉమర్, అభి, లోకేష్ తమ సత్తా చాటి జిల్లా ప్రధాన జట్టులో చోటు దక్కించుకోగా లోహిత్ నాయక్ స్టాండ్ బై గా ఎంపికయినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు. సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో యువ శ్రీ, లక్ష్మి ప్రియ లు ఇద్దరు సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి జిల్లా జట్టులోకి ఎంపికయ్యారని తెలిపారు. బాలుర జూనియర్స్ విభాగంలో ఎస్ అభి, కిరణ్ కుమార్ లు సెలెక్షన్ లలో తమ ప్రతిభను కనబరచి జూనియర్స్ జిల్లా జట్టు లో స్థానం దక్కించుకున్నారని ఆమె పేర్కొన్నారు. సాఫ్ట్ బాల్ జూనియర్స్ విభాగంలో సుండుపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వపు విద్యార్థులు సెలెక్షన్ లలో తమ సత్తా చాటారు. జూనియర్స్ బాలికల విభాగంలో బేబి, బాలుర విభాగంలో ఆంజనేయులు, భరత్ కుమార్ లు జిల్లా జట్లలో స్థానం దక్కించుకున్నారు.

## విందు కార్యక్రమాల్లో గుట్ట బాబు



**టి.సుండుపల్లె, ఆగస్టు 17 సీమ వార్త సాయంత్రం** టీడీపీ బీసీ సాధికార సమితి--పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) ఆదివారం టి. సుండుపల్లె మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శుభకార్యాలు, మొక్కుబడి, విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొండూరు నాగరాజు ఆధ్వర్యంలో నాగరప్పమ్మతల్లి మొక్కుబడి విందులో, పింఛ ముడుంపాడు--నగిరి వద్ద గోళ్ల రెడ్డప్ప నాయుడు కుమారులు వేణుగోపాల్ నాయుడు, రాజగోపాల్ నాయుడు నిర్వహించిన కేశఖండన కార్యక్రమంలో, చిన్నగొల్లపల్లిలో తనుకు దేవేంద్ర, కొండ్రు శ్రీనివాసులు ఏర్పాటు చేసిన బోనాల విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో వెంకట్రామిరెడ్డి, గురిగింజకుంట సత్యనాయుడు, కిరణ్ నాయుడు, నిమ్మకాయల సిద్ధమానాయుడు, ముద్దుశెట్టి రామయ్య, కోటికే సుబ్బరామప్ప నాయుడు, కొండూరు రవీంద్ర రాజు, పచ్చిపాల నరేష్ నాయుడు, గోళ్ల రామాంజులు నాయుడు, గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, మణికుమార్, రమణయ్య, పచ్చిపాల రెడ్డన్న, నాగార్జున, చిన్న పుల్లయ్య, ఆంజనేయులు, జరుగుమల్లి రమణయ్య, సూరి, అనిల్ కుమార్, సిద్ధరావు, జనార్ధన్, కొండ్రు రమణయ్య, క్రాంతికుమార్, సురేష్, రమేష్, బలరాం రాజు, సుబ్బరాజు, వెంకట్ రాజు, గోళ్ల ప్రభాకర్ నాయుడు, చిట్రాజు చిన్నప్ప నాయుడు, సోరువు బాబు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

సోమవారం
17 ఆగస్టు 2026

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**లేపాక్షి, ఆగస్టు 15 సీమ వార్త సాయంకాలం** : మండలంలోని 2026 -27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకా డమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ నాగరాజు తెలిపారు. లేపాక్షి మండలంలో మొత్తం ఖాళీలు 10 ఉన్నాయన్నారు. తమ దరఖాస్తులను అభ్యర్థులు ఎంఈఓ కార్యాలయంలో అందించాలని సూచించారు.

**ఖాళీల వివరాలు**

లేపాక్షి జడ్పీహెచ్ఎస్ ఉర్దూ ఎస్ ఏ బి ఎస్.(యు) 1, ఎస్ ఏ ఎస్ ఎస్ (యూ) 1,
పులమతి ఎంపియుపిఎస్ ఉర్దూ ఎస్ ఏ మ్యాథ మెటిక్స్ (ఉర్దూ) 1,
లేపాక్షి ఎన్ ఎస్ ఆర్ జడ్ పి ఓ హెచ్ ఎస్ ఎస్ ఏ తెలుగు -1, ఎస్ ఏ హిందీ -1, చోళ సముద్రం జడ్పీహెచ్ఎస్ ఎస్ ఏ సోషల్ స్టడీస్ -1,
సిరివరం జడ్.పి.హెచ్.ఎస్
ఎస్ ఏ సోషల్ స్టడీస్ -1, ఫిజికల్ సైన్స్ 1,
కొండూరు జడ్.పి.హెచ్.ఎస్ ఎస్ ఏ ఎస్ఎస్ -1(సోషల్ స్టడీస్)

మళ్లీ రెడ్డిపల్లి ఎంపీపీఎస్ ఎస్జిటి -1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కోరారు. అలాగే ఎంపికైన అభ్యర్థులకు గౌరవ వేతనం ఎస్జిటిలకు రూ 10,000, స్కూల్ అసిస్టెంట్లకు 12,500 ఇవ్వడం జరుగుతుందని మండలంలోని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకో వాలని ఎంఈవోలు కోరారు.

## చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేయడానికి డోర్ టు డోర్ కార్యక్రమం



**మడకశిర ఆగస్టు 17 సీమ వార్త సాయంకాలం** కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయడానికి డోర్ టు డోర్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆగండి జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని అగళి మండలంలోని ఊళ్లేకేరా ,ఇరిగేపల్లి, నందరజానపల్లి గ్రామంలో 149వ బూతులో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జడ్పీటీసీ ఉమేష్, మండలం కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీనివాస్,కెంచు యాదవ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, నాయకులు జయప్ప,
మాజీ ఎంపీపీ బసవరాజు, నాయకులు దేవరాజు,యూనిట్ ఇంచార్జి భూతరాజు , మంజు డీలర్,హరీష్ , మాజీ సర్పంచ్ లింగరాజు , మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు స్థానిక పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టళ్లలో వార్డెన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

**....ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు చంద్ర.**



**గోరంట్ల ఆగస్టు 17 సీమ వార్త సాయంత్రం.** జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న బీసీ సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని పుట్టపర్తి లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భరద్వారాజ్ కి ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. జిల్లాలో 61 వసతిగృహాలకు కేవలం 26 మంది వార్డెన్లు మాత్రమే విధుల్లో ఉన్నారు ఒక్కో వార్డెన్‌కు రెండు, మూడు హాస్టళ్లను అదనపు బాధ్యతలు అప్పగించడం వల్ల విద్యార్థులకు సరైన పర్యవేక్షణ, నాణ్యమైనఆహారం, పరిశుభ్రత, ఆరోగ్యభద్రత వంటి సౌకర్యాలపై తీవ్ర ప్రభావం పడుతోందనీ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ హాస్టళ్లలో సిబ్బంది కొరతను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఖాళీ వార్డెన్ పోస్టుల వివరాలను సేకరించి వెంటనే అత్యవసర ప్రాతిపదికన భర్తీ చేయాలని, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖకు నివేదిక పంపాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందిస్తూ కొన్ని నెలల కిందట ప్రభుత్వానికి లెటర్ పెట్టాము అని చెప్పడం జరుగుతోంది మరి ఉన్నత అధికారులతో మాట్లాడి పెండింగ్లో ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విద్యార్థి సంఘం తరపున కోరారు లేనిపక్షంలో విద్యార్థుల భద్రత,ఆరోగ్యం, భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతంగా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, ఐసు జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్, భరత్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



**ఆగస్టు 17 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గ పరిధిలోని రోళ్ల మండలంలోని రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 9వ తరగతి చదువుచున్న విద్యార్థిని భానుప్రియ డివిజన్ స్థాయిలో జరిగిన క్రీడా పోటీ లో 800మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానంలో నిలిచి జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు రవీంద్రమూర్తి,మండల విద్యాశాఖ అధికారులు మోహన్, శ్రీధర్, పిడి మహేష్ బాబు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి యంజారప్ప, ఉపాధ్యాయులు, అభినందించారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి



**అమరాపురం ఆగస్టు 17 సీమవార్త సాయంత్రం.** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆదేశాల మేరకు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అమరాపురం తహసిల్దార్ బి. హనుమంతుకు అమరాపురం మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు శివాచారి, సీనియర్ పాత్రికేయుడు బి. తిమ్మప్ప, ప్రధానకార్యదర్శి సిద్దేశ్ గౌరవ సలహాదారు జగన్నాథ్, సహ కార్యదర్శి విద్యాసాగర్, కార్యవర్గ సభ్యులు పీజే తిప్పేస్వామి, నరసింహమూర్తి లు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. వర్కింగు జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలి. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, 2018-19 లో ఎన్నికల ముందు ప్రకటించిన హౌసింగ్ పథకం ఆచరణలో అమలుకు నోచుకోలేదు. అందువల్ల మరింత జాప్యం లేకుండా ఇళ్ల స్థలాల విషయమై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులు వృత్తి ద్వారా సమాజానికి చేసిన సేవలను, వారికి తగిన వేతనాలు గానీ, ఉద్యోగ విరమణ పింఛను గానీ లేని పరిస్థితులను, వారి వయసును దృష్టిలో ఉంచుకుని విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని, .జర్నలిస్టులపై పెరిగిపోతున్న భౌతిక దాడులు, బెదిరింపులు, దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొనిరావాలని వినతి అందజేశారు. వినతిని జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని తహసిల్దార్ తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగిగా ముస్తఫా

**అవార్డు గ్రహీత ముస్తఫాకు పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు ఘన సన్మానం**



**లేపాక్షి ఆగస్టు 17 సీమ వార్త సాయంకాలం:** మహాత్మ జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, కళాశాల, లేపాక్షిలో ఆఫీస్ సీనియర్ అసిస్టెం ట్‌గా విధులు నిర్వహిస్తున్న ముస్తఫా విశిష్ట సేవలను గుర్తిస్తూ "ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు" లభిం చింది. ఆగస్టు 15వ తేదీన 80వ స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ముస్త ఫా ప్రశంసాపత్రంతో పాటు ఘన సన్మానం నిర్వహిం చారు. విధి నిర్వ హణలో చూపుతు న్న అంకితభావం, క్రమశిక్షణ, సమయ పాలన, బాధ్యతా యుతమైన సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకుని పాఠశాల, కళాశా లకు తిరిగి వచ్చిన శ్రీ ముస్తఫాకు పాఠశాల, కళాశాల ప్రధానాచార్యులు పి.ఆర్. సుందర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయన మాట్లాడు తూసంస్థ అభివృద్ధి కి అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యో గికి జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు లభించడం పాఠశాల, కళాశాలకు గర్వకార ణమని పేర్కొన్నారు. ముస్తఫా సేవలు ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, కార్యాలయ సిబ్బం ది పాల్గొని ముస్తఫా కి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలి పారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన అంకితభావంతో సేవలందిస్తూ మరిన్ని పురస్కా రాలు అందుకోవా లని ఆకాంక్షించారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత సీఐ శ్రీనివాసులుకు ఘన సన్మానం





**యాడికి ఆగష్టు 17 సీమ వార్త సాయంకాలం** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఎస్పీ జగదీష్‌బి చేతుల మీదుగా ఉత్తమ సీఐ అవార్డు అందుకున్న యాడికి సీఐ ఆర్. శ్రీనివాసులు కు సోమవారం యాడికి పోలీస్ స్టేషన్‌లో బియాడికి మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆగాపే ఆశ్రమ వ్యవస్థాపకులు బత్తల ప్రసాద్ తన బృందంతో కలిసి సీఐ శ్రీనివాసులును పూల హారాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బత్తల ప్రసాద్ మాట్లాడుతూ, సీఐ శ్రీనివాసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకొని మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఏలియా, బాలకృష్ణ, శామ్యూల్స్, గోవిందరాజులు, రవి, తిరుపాల్, సుభాష్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావుకు ఘన స్వాగతం పలికిన.... గుమ్మయగారిపల్లి యూత్.



**గోరంట్ల ఆగస్టు17 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజా కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్యులు సవితమ్మ భర్త తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకుడు వెంకటేశ్వర రావు కు గోరంట్ల మేజర్ పంచాయితీ పరిధిలోని గుమ్మయగారిపల్లి టీడీపీ యువ నాయకులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని మల్లాపల్లి గ్రామం వద్ద సోమవారం నిర్వహించిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటేశ్వరరావును గుమ్మయగారిపల్లి టిడిపి యువ నాయకులు స్వాగతం పలికారు ఇందులో భాగంగా అనుమోలు హరి, అనుమోలు ప్రకాష్,సీనియర్ నాయకులు బోయ నరసింహయ్య, మేకల క్రిష్టప్ప, బోయలపల్లి అశ్వర్థరెడ్డి, బోయ వెంకటప్ప,డీలర్ సురేంద్ర, చాకలి గంగాద్రి, ఎరుకలగంగాద్రి, ఎరుకల ఆదినారాయణ, పెద్దింటి రమేష్, కురుబ వెంకటప్ప, దాసరి సతీష్, ఈడిగ ప్రకాష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**మడకశిర ఆగస్టు 17 సీమ వార్త సాయంకాలం** వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం మంజుల తిప్పేస్వామి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వైకాపా నాయకులు కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిద్దరూ కలకాలం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఈ సందర్భంగా వైకాపా నాయకులు కార్యకర్తలు తెలిపారు.

## సీనియారిటీ ప్రకారం ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్లు అందజేయాలి



**మడకశిర ఆగస్టు 17 సీమ వార్త సాయంకాలం** సీనియారిటీ ప్రకారం ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్లు అందజేయాలని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరాలక్కప్ప డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ నాయకులకు మాత్రమే ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ చేస్తున్న అధికార పార్టీ నాయకులు అన్నారు. సీనియారిటీ జాబితా ప్రకారం ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్లు అందేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ పరిధిలోని ఆగళి మండలం ఎమ్మార్వో కి సోమవారం వినతి పత్రం అందించిన వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప. ఈ సందర్భంగా గత వారం రోజుల క్రితం వైసిపి పార్టీకి సంబంధించిన రైతులకు 20 ట్రాన్స్ఫార్మర్లు ఇస్తామని అగళి మండల ఏఈ హామీ ఇవ్వడం జరిగింది. కానీ నిన్నటి రోజు అర్ధరాత్రి 11 గంటల సమయంలో ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండా ట్రాన్స్ఫార్మర్లు అధికార కూటమి నాయకులు పంపిణీ చేయడం జరిగిందని వైసిపి పార్టీకి చెందిన రైతులుకు కనీసం ఒక ట్రాన్స్ఫార్మర్ కూడా అందించకపోవడం పై ఎమ్మార్వో గారికి సక్రమంగా రైతులకు ట్రాన్స్ఫర్ అందేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగళి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ముదిరాజు, వైకాపా నాయకులు రైతులు కార్యకర్తలు హాజరవడం జరిగింది.

## కొండాపురం పంచాయతీ రజకులకు... దోబీ ఘాట్ మంజూరు చేయండి.

**టిడిపి కార్యాలయ గ్రీవెన్స్ లో వినతి.**

**మంత్రి భర్త వెంకటేశ్వరరావు, కన్వీనర్ బాలకృష్ణ చౌదరికి వినతి పత్రం అందజేసిన రజకులు.**



**గోరంట్ల ఆగస్టు 17 సీమ వార్త సాయంత్రం.** మండలంలోని కొండాపురం పంచాయతీ పరిధిలోని రజకుల సౌకర్యార్థం ధోబి ఘాట్ కు స్థలాన్ని కేటాయించి దోబిగాట్ లను నిర్మించాలని గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కొండాపురం పంచాయతీకి చెందిన రజకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజకులు మాట్లాడుతూ కులవృత్తిని కొనసాగించుకునేందుకు సరైన స్థలం లేక నీటి వసతి లేక దోబీ ఘాట్ లో లేక ఇబ్బంది పడుతున్నామని ఇప్పటికైనా స్పందించి రజకుల కోరికలను తీర్చాలని కుల సంఘ నాయకులు రోహిత్, చాకలి రామచంద్ర, ఈశ్వరయ్య, మనోహర, నారాయణస్వామి, ఈశ్వరప్ప, శ్రీనివాసులు తదితరులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్, సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881